కాంట్రాక్ట్ కార్మికులుగా గుర్తించాలి

గోదావరిఖని, జూలై 17: నాలుగు దశాబ్దాలుగా అన్యాయానికి గురవుతున్న సింగరేణి బొగ్గు లోడింగ్, అన్‌లోడింగ్ కార్మికులను కాంట్రాక్ట్ కార్మికులుగా గుర్తించాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి షేక్ యాకుబ్ షావలి డిమాండ్ చేశారు. బుధవారం గోదావరిఖని ఫైవింక్లయిన్ గని గ్యాస్ గోదాం వద్ద నిర్వహించిన సింగరేణి బొగ్గు లారీ లోడింగ్, అన్ లోడింగ్ కార్మికుల సమావేశంలో ఆయన హజరై మాట్లాడారు. గోలేటి నుంచి మణుగూరు వరకు 11 డివిజన్‌ల్లో 1,755 మంది కార్మికులు సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి నుంచి నేటి వరకు రెక్కలు ముక్కలు చేసుకోని బొగ్గు డిస్పాచ్‌లో 24గంటలు విధులు నిర్వహిస్తున్న వారి శ్రమకు తగిన ప్రతిఫలం లేదన్నారు. 2014లో శాసన సభలో కార్మికులపై చర్చ జరిగిన పరిష్కరించ లేదన్నారు. ఇక్కడ 11 డివిజన్‌లకు చెందిన లోడింగ్ అన్ లోడింగ్ సంఘం డివిజన్ అధ్యక్షులు బౌద్ద విజయ్, పోలవేణి రమేశ్, కార్యదర్శిలు జక్కుల రాజాబాబు, రాంబాబు, దుర్గారావు, సమ్మయ్య, మధు, తిరుపతి, డప్పు మల్లేశ్, రామగుండం, భూపాలపల్లి, రామకృష్ణపూర్, మణుగూరు, ఇల్లందు కార్మికులు పాల్గొన్నారు.

మా ఊరికి సీసీ రోడ్డు ఎప్పుడేస్తరు.?

● బురదలో వరి నాట్లు వేసి కుర్మపల్లెలో గ్రామస్తుల నిరసన

బురదలో వరినాట్లు వేసి నిరసన తెలుపుతున్న కుర్మపల్లె గ్రామస్తులు

జూలపల్లి, జూలై 17 : పెద్దాపూర్‌లోని కుర్మపల్లె వాసులు రోడ్డు సౌకర్యం లేక అవస్థలు పడుతున్నారు. చినుకు పడితే మట్టి రోడ్డంతా చిత్తడిగా మారుతున్నది. కనీసం కాలి నడకన కూడా రోడ్డుపై నడవలేని దుస్థితి దాపురించింది. గతంలో పెద్దాపూర్ నుంచి కుర్మపల్లె దాకా మట్టి రోడ్డును సీసీ రోడ్డుగా అభివృద్ధి చేయడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 1.20 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఈ క్రమంలో ఏడో వార్డుకు చెందిన ఆ పల్లె వాసులు బుధవారం సాయంత్రం మట్టి రోడ్డుపై వరి నాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు. దాదాపు మూడు కిలో మీటర్ల మట్టి రోడ్డు వర్షాలకు పూర్తిగా బురదమయం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శివారు పల్లెను ఎందుకు పట్టించుకోవడం లేదంటూ వారు ధ్వజమెత్తారు. పెద్దపల్లి ఎమ్మెల్యే, జిల్లా ఉన్నతాధికారులు స్పందించాలని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ రాజన్నల శివకుమార్, రాజన్నల రాజయ్య, బైర కొమురయ్య, కచ్చు మల్లేశ్, రాజన్నల శంకర్, అరకోల్ల నరేశ్ పాల్గొన్నారు.

ట్రాన్సాక్షనల్ అనాలసిస్‌లో శిక్షణ

కోల్‌సిటీ, జూలై 17: సైకాలజిస్టుల నైపుణ్యాభివృద్ధే ధ్యేయంగా తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ కృషి చేస్తున్నదని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మోతుకూరి రాంచందర్, స్థానిక మోటివేటర్ మేజిక్ రాజా ఒక ప్రకటనలో తెలిపారు. సభ్యుల నైపుణ్యాల పెంపునకు నిరంతర కౌన్సిలింగ్ విద్య పేరున శిక్షణ అందిస్తున్నామన్నారు. ఈనెల 21న హైదరాబాద్‌లో ట్రాన్సాక్షనల్ అనాలిసిస్ (మానవ సంబంధాలు, వ్యక్తిత్వ విశ్లేషణ)లో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. కమ్యూనికేషన్‌లో మానవ సంబంధాల గతిశీలతను అర్థం చేసుకోవడానికి, వ్యక్తి విజేతగా నిలవడానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. వ్యక్తుల మ ధ్య సంబంధ బాంధవ్యాలు పెంపొందించడానికి ఇది ఒక చక్కని సాధనమన్నారు. ఆచరణాత్మక , శక్తివంతమైన అనువర్తిత మానసిక సాధనం, మానవ సంబంధాలు, సైకోథెరపి, విద్య, ప్రేరణ శిక్షణ కార్యక్రమాలలో ఉత్తమ ఫలితాల కోసం ఈ శిక్షణ ఎంతగానో దోహద పడుతుందన్నారు. నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యల సాధనలో ఎంతగానో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఈ శిక్షణకు విద్యార్థు లు, ఉద్యోగులు, స్వయంగా అభివృద్ధి చెందాలనుకునే వారు హాజరు కావచ్చన్నారు. వివరాలకు సెల్ నంబర్ 9533660938లో సంప్రదించాలని కోరారు.

ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు

మంథని : ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

మంథని: గోదావరి తీరంలో షవర్ల కింద స్నానాలు చేస్తున్న భక్తులు

మంథని/పెద్దపల్లి కమాన్/కోల్‌సిటీ/ జూలపల్లి/ కాల్వశ్రీ రాంపూర్/ జూలై 17: హిందువుల తొలి పండుగ అయిన తొలి ఏకాదశి వేడుకలను జిల్లాలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మంథనిలోని గోదావరికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. కుటుంబ సమేతంగా ఉదయం నుంచే స్థానిక గోదావరి తీరంలో పుణ్యస్నానాలు ఆచరించారు. మహిళలు గోదావరి తీరంలో సైకత లింగాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. తీరంలోని శివలింగం, శ్రీ గౌతమేశ్వర స్వామి, శ్రీ హనుమాన్, సురాభండేశ్వర స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎడతెరపి లేకుండా వర్షం కురిసినప్పటికీ భక్తులు పుణ్యస్నానాలకు రావడంతో గోదావరి తీరం రద్దీగా మారింది. న్నారుల కేరింతలు, శివ సత్తుల పూనకాలతో మంథని గోదావరి తీరం సందడిగా మారింది. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు ప్రత్యేకంగా బందోబస్తు నిర్వహించారు. తొలి ఏకాదశి పండుగ సందర్భంగా పట్టణంలోని ప్రజలు పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు జరిపారు. మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమా సురేశ్ రెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు. స్థానిక శ్రీగౌతమేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకొని పూజలు చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, కౌన్సిలర్లు వీకే.రవి, చొప్పకట్ల హన్మంతు, గుండా విజయలక్ష్మి ఉన్నారు. పెద్దపల్లిలోని శాంతినగర్ శ్రీకోదండ రామాలయంతో పాటు పలు ఆలయాలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. జిల్లాలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

19న కొలనూర్‌కు మంత్రులు రాక

ఓదెల, జూలై 17: కొలనూర్ లో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ దవాఖాన ప్రారంభోత్సవానికి ఈ నెల 19న పలువురు మంత్రులు వస్తున్నట్లు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మూల ప్రేంసాగర్‌రెడ్డి,బైరి రవిగౌడ్ తెలిపారు. ఉదయం 8గంటలకు నూతన దవాఖాన ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే విజయరమణారావుతో పాటు మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు, ఎంపీ గడ్డం వంశీకృష్ణ గ్రామానికి వస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో గ్రామస్థులు, కాంగ్రెస్ కార్యకర్తలు తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

అన్నదానం

కోల్‌సిటీ, జూలై 17: ధర్మారం మండల కేంద్రంకు చెందిన నరసింహులు-ముత్తవ్వ దంపతులు అనాథ పిల్లలకు అన్నదానం చేశారు. గోదావరిఖని గాంధీనగర్‌లో గల ఎండీహెచ్‌డబ్ల్యుఎస్ బాలల సంరక్షణ కేంద్రం సేవల గురించి ఫేస్‌బుక్ ద్వారా చూసి పరిచయం చేసుకున్న ఆ దంపతులు బుధవారం తమ కుమారుడు శ్రీకాంత్ పుట్టిన రోజున వృథా ఖర్చులు చేయవద్దని ఉద్దేశంతో గోదావరిఖనికి వచ్చి ఆశ్రమ పిల్లల మధ్య కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నట్లు తెలిపారు. అలాగే ఆశ్రమ పిల్లలకు ఒకరోజు అన్నదానం చేశారు. ఈ ఆశ్రమకు తమవంతు సాయం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు, పెద్దపల్లి జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు పోచంపల్లి రాజయ్య, ఆశ్రమ పిల్లలు పాల్గొన్నారు.

ఉత్పత్తిపై వర్ష ప్రభావం పడకుండా చూడాలి

యైటింక్లయిన్ కాలనీ : అధికారులతో మాట్లాడుతున్న డైరెక్టర్

యైటింక్లయిన్‌కాలనీ, జూలై 17: బొగ్గు ఉత్పత్తిపై వర్ష ప్రభావం పడకుండా ముం దస్తు చర్యలు తీసుకోవాలని సంస్థ డైరెక్టర్ (పీఅండ్‌పీ) జీ వెంకటేశ్వర్ రెడ్డి అధికారులకు సూచించారు. ఆర్జీ-2 ఏరియాలోని ఓసీపీ-3 ప్రాజెక్టులోఆర్జీ-3 జీఎం సుధా కర్ రావు, ప్రాజెక్టు అధికారి మధుసూధన్ తో కలిసి పర్యటించారు. ముందుగా ప్రాజె క్టు అధికారి కార్యాలయంలో ఉత్పత్తి, ఉత్పాదకత, లక్ష్య సాధన, రక్షణ చర్యలు, కార్మికుల సంక్షేమం తదితర అంశాలపై చర్చించి దిశా నిర్దేశం చేశారు. అనంతరం ప్రాజెక్టు పని స్థలాల్లోకి వెళ్లి యంత్రాల పనితీరు, బొగ్గు నిల్వలు, పని స్థలాల పెంపు పరిశీలించి పలు సూచనలు చేశారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రాజెక్టులో నీరు నిల్వ ఉండకుండా అవసరమైన పంపు సెట్లను సిద్ధంగా ఉంచుకో వాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వర్ష ప్రభావం బొగ్గు ఉత్పత్తిపై పడకుండా ముందస్తు చర్యలు తీసుకొని అమలు చేయాలని ఆదేశించారు. ఉత్పత్తి క్రమం లో ప్రతి ఉద్యోగి రక్షణను అమలు చేయాలని తెలిపారు. ఉత్పత్తి చేసిన బొగ్గు సకాలంలో వినియోగదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని, వార్షిక లక్ష్య సాధనకు అనుగుణంగా రోజువారి ఉత్పత్తి లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సా గా లన్నారు. ప్రాజెక్టు మేనేజర్ డీ. రమేశ్, సర్వే అధికారి నర్సింగరావు,సెక్యూరిటీ అధికారి మహమ్మద్ షరీఫ్ ఉన్నారు.

గోదావరిఖని, జూలై 17:ఆర్జీ-1 పరిధి లోని ఓసీపీ 5 ప్రాజెక్టును సింగరేణి డైరె క్టర్(పీఅండ్‌పీ) జీవీ రెడ్డి సందర్శించారు. ప్రాజెక్టు పని స్థలాలను పరిశీలించిన డైరె క్టర్ వర్షాకాలంలో కోల్ డిస్పాచ్ కొన గేం దుకు సర్వేస్ నిల్వలు పెంచుకోవాల న్నారు. ఇక్కడ ఆర్జీ-1 జీఎం చింతల శ్రీని వాస్, ఆర్జీ-1 3 జీఎం ఎన్ సుధాకర్, ప్రాజెక్టు ఆఫీసర్ కే చంద్రశేఖర్, కాలిరీ మేనేజర్ అనిల్ గబలే, సేఫ్టీ ఆఫీసర్ పీ శ్రీనివాస్, సర్వే అధికారి చంద్రమౌళి, పీ పటేల్ ఉన్నారు.

రామగిరి, జూలై 17: సింగరేణి ఆర్జీ-3 పరిధి ఓసీపీ-2 గనిని బుధవారం డైరెక్టర్ (పీపీ) జీ.వెంకటేశ్వర రెడ్డి సందర్శించారు. ప్రాజెక్టు వ్యూ పాయింట్ నుంచి క్వారీలో నడుస్తున్న పనులను పరిశీలించారు. నిర్దేశిత లక్ష్యాలను సాధించడానికి తీసుకుంటున్న భద్రతా చర్యలు, ప్రణాళికల వివరాలను జీఎం సుధాకర్ రావు వివరించారు. వారి వెంట ఇంజినీరు శేఖర్ బాబు, ప్రాజెక్టు అధికారి రాజేందర్, నాగరాజు, మేనేజర్ రామారావు, ఎస్టేట్ అధికారి ఐలయ్య, జీఎల్ రాజు తదితరులున్నారు.

తండ్రి మందలించాడని.. కుమారుడి ఆత్మహత్య

రాజ్‌కుమార్(ఫైల్)

ధర్మారం,జూలై17: ఒక్కగానొక్క కొడుకును అల్లారు ముద్దుగా పెంచుకున్నారా తల్లిదండ్రులు. దారి తప్పుతున్నాడని కొడుకును తండ్రి మందలిస్తే తట్టుకోలేక ప్రాణం తీసుకున్న ఘటన దొంగతుర్తిలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. దొంగతుర్తి గ్రామానికి చెందిన కారపురి గౌరమ్మ, మొగిళి దంపతులకు రాజ్ కుమార్(20) ఏకైక కుమారుడు. తండ్రి కూలీనాలీ చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. తల్లి సొమ్మ (ఫిట్స్)తో బాధపడుతున్నది. ఒక్కగానొక్క కుమారుడు కావడంతో తల్లిదండ్రులు గారాబంగా పెంచారు. రాజ్ కుమార్ ఇంటర్ వరకు చదివాడు. ఆ తర్వాత చదువు మానేసి గ్రామంలోనే ఉంటూ ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. కొంత కాలంగా రాజ్ కుమార్ మద్యం, సిగరెట్లు తాగుతున్నాడు. దీంతో కొడుకు భవిష్యత్‌పై ఆందోళన చెందిన తండ్రి రాజ్‌కుమార్‌ను మందలిస్తున్నాడు.బుధవారం ఉదయం తండ్రి మొగిళి ఇంటి నుంచి గ్రామంలోని పీర్ల వద్దకు వెళ్లగా, ఇంటి ఆవరణలో తల్లి గౌరమ్మ పని చేసుకుంటూ ఉంది. అదే సమయంలో రాజ్ కుమార్ ఇంట్లోని ఓ గదిలో ఫ్యాన్ బిగించే రాడ్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. స్నేహితుడొకరు రాజ్‌కుమార్‌కు ఫోన్ చేయగా లిఫ్ట్ చేయక పోవడంతో అతని ఇంటికి వచ్చి వచ్చాడు. గదిలోకి వెళి చూడగా రాజ్‌కుమార్ అప్పటికే చనిపోయాడు. మృత దేహాన్ని చూసి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరయ్యారు. మాకు దిక్కెవరు బిడ్డా అంటూ తల్లిదండ్రులు రోదించిన తీరు అందరిని కలిచి వేసింది. ఎస్ఐ శీలం లక్ష్మణ్ వివరాలు సేకరించారు.మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం పెద్దపల్లి ప్రభుత్వ ప్రధాన దవాఖానకు తరలించారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఒంటరితనం భరించలేక రిటైర్డ్ సింగరేణి కార్మికుడు..

పెద్దపల్లి రూరల్, జూలై 17: రాగినేడు గ్రామానికి చెందిన రిటైర్డ్ సింగరేణి కార్మికుడు నక్క కొమురయ్య(85) ఒంటరితనం భరించలేక ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని పెద్దపల్లి ఎస్ఐ లక్ష్మణ్ రావు తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నక్క కొమురయ్య-రాజమ్మ దంపతులకు ఇద్దరు కుమార్తెలు. వారికి పెళ్లిళ్లు కావడంతో ఎక్కడి వాళ్లక్కడ స్థిరపడి జీవిస్తున్నారు. సింగరేణి ఉద్యోగం చేసి విరమణ పొందిన కొమురయ్య భార్యతో రాగినేడులో జీవనం సాగిస్తున్నారు. ఇటీవలే భార్య రాజమ్మ మృతి చెందడంతో అప్పటి నుంచి మనోవేదన చెందుతున్నాడు. ఇద్దరు కూతుళ్లు చెరి కొన్ని రోజులు పోషిస్తున్నారు. పదిహేను రోజుల క్రితం వరకు చిన్న కూతురు వద్ద ఉన్న కొమురయ్య రాగినేడుకు వచ్చి ఉంటున్నాడు. ఈ క్రమంలో ఒంటరి తనాన్ని భరించలేని ఆయన మంగళవారం రాత్రి సమయంలో ఇంటి ముందు రేకులకింద తాడుతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కూతురు కాసులక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

విజయవంతం చేయండి

పోస్టర్లు విడుదల చేస్తున్న నాయకులు

పెద్దపల్లి టౌన్, జూలై 17: మాదిగలు కోల్పోతున్న రాజకీయ వాటాను సాధించుకునేందుకు సంఘటితం కావాల్సిన అవసరం ఉన్నదని, సమస్యల పరిష్కారానికి పోరాటం చేసేందుకు మాదిగ శక్తిని ఏర్పాటు చేసినట్లు వ్యవస్థాపక అధ్యక్షుడు బొంకూరి సురేందర్ తెలిపారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో బుదవారం వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడారు. ఈనె 21న జిల్లా కేంద్రంలోని అమర్‌చంద్ కల్యాణ మండపంలో మాదిగ శక్తి ఆధ్వర్యంలో సదస్సు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, ఉస్మానియా ప్రొఫెసర్ చింతకింది కాశీం, హైకోర్టు న్యాయవాది శరత్‌కుమార్, తెలంగాణ ఉద్యమకారులు విఠల్ రానున్నట్లు తెలిపారు. ఇక్కడ నాయకులు రవి, అంజయ్య, కిరణ్‌బాబు, భూమయ్య, రాజేందర్, సదయ్య, అంజయ్య, రమేశ్, తిరుమల్, తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో మొహర్రం

ముత్తారం: పీరీలతో ఊరేగింపు

పెద్దపల్లి కమాన్, జూలై 17 : జిల్లాలో వ్యాప్తంగా మొహర్రం (పీరీలు) వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లిలోని మసీదులు, ప్రత్యేక మందిరాల్లో పీరీలను నిల్చొబెట్టి చివరి రోజు పుర వీధుల గుండా ఊరేగించారు. ఎల్లమ్మ-గుండమ్మ చెరువుల్లో పీరీలను నిమజ్జనం చేశారు.

కోల్‌సిటీ/జ్యోతిగర్, జూలై 17 : భక్తి శ్రద్ధలతో మొహర్రం వేడుకలు నిర్వహించారు. ముస్లింలు పీరీలను ఊరేగించారు. హిందూ, ముస్లింలు పీరీలకు నీరాజనాలు పలికి దట్టీలు, కుడకలు కట్టి మొక్కులు చెల్లించారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో పీరీల ఉత్సవాలు అంబరాన్ని అంటాయి. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గోదావరిఖని వన్ టౌన్ పోలీసులు భద్రతా చర్యలు చేపట్టారు. ఎన్టీపీసీ, రామగుండం పట్టణాల్లో జరిగిన వేడుకల్లో ముస్లింలు పీరీల ను ఇంటింటా ఊరేగించారు. ఎన్టీపీసీ మోమిన్‌నగర్‌లోని మసీదు ఏరియాలో షేక్ జలాల్‌నిద్దీన్, షేక్ కలీమ్, అదేబాపార్థ ఆధ్వర్యంలో ముస్లింలు నిప్పుల గుండంలో నడిచి తమ భక్తిని చాటుకున్నారు. అనంతరం రాత్రి వేళంలో సమీపంలోని చెరువులు కుంటల్లో పీరీలను నిమజ్జనం చేశారు.

ఓదెల, జూలై 17: ఓదెల, కొలనూర్, కనగర్తి, కొమిరె, గుంపుల, పొత్కపల్లి, నాంసానిపల్లి గ్రామాల్లో సంప్రదాయం ప్రకారం పీరీలను నిలబెట్టారు. బుధ వారం చివరి రోజు కావడంతో గ్రామాల్లోని ఇల్లిల్లూ తిరుగగా, భక్తులు కుడుకలు, దస్తీలు కట్టి మొక్కులు చెల్లించుకున్నారు.

ముత్తారం, జూలై 17: ముత్తారం, అడవిశ్రీరాంపూర్, ఓడేడ్, ఖమ్మంపల్లి, హరిపురంతో పాటు పలు గ్రామాల్లో మొహర్రం వేడుకలు ఘనంగా నిర్వహించా రు. కులమతాలకు అతీతంగా పీరీలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

కమాన్‌పూర్, జూలై 17: జూలపల్లి, గుండారం, పేరపల్లి, రొంపికుంట, పెంచికల్‌పేట, కమాన్‌పూర్ తదితర గ్రామాల్లో పెద్ద సరగతి వేడుకలు ఘనంగ ముగిశాయి. ఆయా గ్రామాల్లో పీరీలను రంగురంగుల పూలతో అలంకరించి ఊరేగించారు. మసీదుల వద్ద పెద్ద పెత్తున ప్రజలు పీరీలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. 10వ రోజు షహదత్ వేడుకలతో మొహరం వేడుకలు ముగిశాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎస్సై చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
OLD AGE HOME
★ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325763-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571

ఆర్ఎఫ్‌సీఎల్‌ను సందర్శించిన డైరెక్టర్

ఆర్ఎఫ్‌సీఎల్ మ్యాపును పరిశీలిస్తున్న డైరెక్టర్, అధికారులు

గోదావరిఖని, జూలై 17: సింగరేణి ప్రాజెక్టు అండ్ ప్లానింగ్ డైరెక్టర్ జీ వెంకటేశ్వర్‌రెడ్డి బుధవారం ఆర్ఎఫ్‌సీఎల్ ప్రాజెక్టును సందర్శించారు. ఆర్ఎఫ్‌సీఎల్ ఆపరేషన్ అండ్ మెయింటెనీన్సీ జీఎం ఉదయ రాజహన్సతో కలిసి ఆర్ఎఫ్‌సీఎల్‌ను సందర్శించిన డైరెక్టర్ ప్లాంటు మ్యాపులను పరిశీలించి యూరియా ఉత్పత్తి గురించి అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ ఎం వీరారెడ్డి, జూనియర్ ఇన్‌స్పెక్టర్ చంద శ్రీనివాస్, ఇంటెలిజెన్స్ ఎం తిరుపతి, తదితరులు ఉన్నారు.

పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ దాడులు

జ్యోతినగర్(రామగుండం), జూలై 17: రామగుండం పోలీస్టేషన్ పరిధి ఇందిరానగర్‌లో ఓ ఇంట్లో రహస్యంగా పేకాడుతున్న స్థావరంపై బుధవారం టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్, ఎస్ఐలు రవి ప్రసాద్, రాజేశ్ కానిస్టేబుల్స్‌తో కలిసి దాడులు నిర్వహించి నలుగురు పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 24,670 నగదు, నాలుగు సెల్‌ఫోన్‌లను స్వాధీన పరుచుకున్నారు. విచారణ కోసం పట్టుకున్న సొత్తు, పేకాటరాయుళ్లను రామగుండం పోలీస్టేషన్‌లో అప్పగించారు. పట్టుబడిన వారిలో రామగుండం ఇందిరానగర్‌కు చెందిన మాచర్ల రాజేశ్, గోదావరిఖని మార్కండయకాలనీ వాసి పోముల కృష్ణ, రామగిరి మండలం ఆదివారం పేట నివాసి కాంపెల్లి నదు, ఎన్టీపీసీ గౌతమీ నగర్‌కు చెందిన వొదనపల్లి రామ్మోహన్‌రావు ఉన్నారు. దాడుల్లో హెడ్‌కానిస్టేబుల్ ఏలీయా, మహేందర్, కానిస్టేబుల్ ప్రకాశ్, అఖిల్, మల్లేశ్, రాజేందర్, సునీల్ పాల్గొన్నారు.

నేత్రదానం

ఓదెల, జూలై 17: ఓదెల గ్రామానికి చెందిన లక్ష్మి(70) అనే వృద్ధురాలు బుధవారం మృతి చెందగా ఆమె కళ్లను కుటుంబ సభ్యులు దానం చేశారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి భీష్మాచారి నేత్రదానం గురించి అవగాహన కల్పించారు. దీంతో మృతురాలు కళ్లను దానం చేశారు. లక్ష్మి కుటుంబీకులను సదాశయ ఫౌండేషన్ అభినందించింది.

మధురలో కొప్పుల పూజలు

ధర్మారం,జూలై17: తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా మాజీ మంత్రి, ధర్మపురి మాజీ ఎమ్మెల్యే కొప్పుల ఈశ్వర్ బుధవారం తమిళనాడులోని మధుర మీనాక్షి ఆలయాన్ని సందర్శించారు. కొన్ని రోజులుగా ఈశ్వర్ అతని సతీమణి స్నేహలతతో కలిసి ఆంధ్రప్రదేశ్‌లోని పలు పుణ్యక్షేత్రాలను సందర్శిస్తున్నారు. ఇందులో భాగంగా కొప్పుల దంపతులు మీనాక్షి ఆలయాన్ని దర్శించారు. ఆలయ పూజారులు ఆహ్వానం పలికారు. అనంతరం ఈశ్వర్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు సమర్పించారు. ఆయన వెంట ధర్మపురికి చెందిన డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

పాస్ బుక్ ప్రామాణికంగా రుణమాఫీ చేయాలి

ముత్తారం, జూలై 17: పాస్ బుక్ ప్రామాణికంగా రైతులకు రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని ఓడేడ్ గ్రామంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతు ఐదెకరాల్లోపు ఉండి రేషన్ కార్డు ఉన్న రైతులకు మాత్రమే రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి నిర్ణయించడం సరైంది కాదని అన్నారు. దీంతో రైతులందరికీ న్యాయం జరగదని పేర్కొన్నారు. పట్టాదారు పాస్ బుక్ ఆధారంగానే బ్యాంక్ లో రైతులు రుణాలు పొందారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం పట్టాదారు పాస్బుక్ కలిగి బ్యాంక్లో రుణాలు తీసుకున్న రైతులందరికీ రుణమాఫీ చేయాలని ఆయన కోరారు.

ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

ఏకలవ్యుడి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

పెద్దపల్లి టౌన్, జూలై 17: రాష్ట్రంలో ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రత్యేక నిధులు విడుదల చేయాలని ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు రేవెల్లి తిరుపతి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఏకలవ్య జయంతి సందర్భంగా బుధవారం బండారి కుంటలో చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులిర్పించారు. ఇక్కడ తిరుపతి మాట్లాడారు. ఎస్టీ బ్యాగ్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలని, జిల్లా కేంద్రంలో ట్రైబల్ భవనం నిర్మించాలని, ఎరుకలకు వడ్డీలేని రుణాలు ఇచ్చి ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో మానుపాటి శ్రీనివాస్, రవి, దాసరి కిష్టయ్య, వెంకటేశ్, ఆంజనేయులు, సాయిలు, మల్లేశ్, శీనయ్య, జయ్‌దేవ్ పాల్గొన్నారు.

గ్రామాల్లో వైద్య శిబిరాలు

ధర్మారం,జూలై17: నంది మేడారం ప్రాథమిక ఆరోగ్య కేం ద్రం డాక్టర్ సుస్మిత పర్యవేక్షణలో సీజనల్ వ్యాధుల నివారణకు బుధవారం పత్తిపాక, కొత్తూరు గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వ హించారు. పత్తిపాక గ్రామంలో డాక్టర్ సుస్మిత రోగులకు బీపీ, షుగర్, టీబీ, మలేరియా, డెంగ్యూ,చికెన్ గున్యా తదితర వ్యాధులకు పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో 56 మందిని పరీక్షించి జ్వర లక్షణాలు ఉన్న నలుగురి నుంచి రక్త నమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపించారు. డాక